GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 21-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# తుక్కుగూడలో రెచ్చిపోతున్న అక్రమ నిర్మాణాల మాఫియా....!





- అనుమతులు గోరంతా... కట్టడాలు కొండంత...! జి ఎచ్ ఎం సి కనుసన్నల్లోనే దందా...?
- అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా రేకుల షెడ్లు నిద్రమత్తులో అధికారయంత్రాంగం...?
- ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి లక్షలు ఎగ్గొట్టి ఇష్టారాజ్యంగా అద్దెల దందా...!
- అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా రేకుల షెడ్లు, ఇండ్ల నిర్మాణాలు

మహేశ్వరం నియోజకవర్గం శంషాబాద్ సర్కిల్ - 18, తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా భారీ రేకుల షెడ్లు, ఇళ్ల నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలస్తున్నాయని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయ భూములలో కొందరు వ్యక్తులు జి ఎచ్ ఎం సి నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా, ఎలాంటి లేఅవుట్ లేకుండా ఇష్టారాజ్యంగా షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు.అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండటంతో ఆక్రమణదారుల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి.




## ప్రభుత్వ ఖజానాకు గండి

నిబంధనల ప్రకారం ఈ నిర్మాణాలకు జి ఎచ్ ఎం సి నుండి అనుమతి తీసుకుంటే లక్షల రూపాయల పన్ను ప్రభుత్వ ఖజానాకు జమ అవుతుంది. ఆ పన్నును ఎగవేయడానికే రాత్రికి రాత్రే షెడ్లు, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి భారీ మొత్తంలో అద్దెలకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తుక్కుగూడ వార్డు పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, శంషాబాద్ జోనల్ కమిషనర్, సర్కిల్-18 అధికారులు వెంటనే



స్పందించాలని,అక్రమ కట్టడాలపై విచారణ జరిపి వాటిని కూల్చివేసి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



నిఘా వ్యవస్థ నిద్రిస్తే.....
క్రైమ్ మిర్రర్ కాపు కాసుంది.

# రెండు రోజులు వర్ష సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.నగర పర్యటనలను అన్వేషించండి అల్పపీడనం ప్రభావంతో సోమవారం మల్కాజిగిరి ప్రాంతంలో 1.20సెం.మీలు, గండిమైసమ్మ ప్రాంతంలో 2.5మి.మీల వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. కాగా మరో పక్క నగరంలో అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. గ్రేటర్‌లో ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 32.6 డిగ్రీలు, కనిష్ఠం 22.9 డిగ్రీలు, గాలిలో తేమ 72 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.



# సర్కారు 'యూటర్న్'.. ఫలించిన పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం

2లో

- స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్‌ల విలీన ప్రతిపాదనకు బ్రేక్
- విద్యార్థి జేపీసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ నేతృత్వంలో దక్కిన మహా విజయం
- 35 రోజుల పాటు అలుపెరగని దీక్ష, వ్యూహాత్మక ఆందోళనలు
- సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే యథాతథంగా పాలిటెక్నిక్ కళాశాలలు
- పాత పద్ధతిలోనే ఏఐసీటీఈ నిబంధనలు, పరీక్షల విధానం
- అధ్యాపకుల సహాయ నిరాకరణ, జేపీసీ ఒత్తిడితో దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

# సర్కారు 'యూటర్న్'.. ఫలించిన పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21** రాష్ట్రంలో గత 35 రోజులుగా పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు చేస్తున్న సమరశీల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేయాలన్న ప్రతిపాదనపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. విద్యార్థి లోకం కదం తొక్కడం, అధ్యాపకులు సహాయ నిరాకరణ చేపట్టడంతో దిగొచ్చిన సర్కార్.. పాత పద్ధతిలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని కీలక నిర్ణయం తీసుకుంది.




**ఎరవెల్లి జగన్ నాయకత్వానికి దక్కిన అరుదైన విజయం**

పాలిటెక్నిక్ కళాశాలల మనుగడను ప్రశ్నార్థకం చేసేలా ఉన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా.. పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ సాగించిన పోరాటం ఈ విజయానికి ప్రధాన కారణం. గత 35 రోజులుగా ఆయన విద్యార్థులు, జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలను సమన్వయం చేసుకుంటూ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. నిరంతర సమావేశాలు, భారీ ధర్నాలు, వినూత్న నిరసనలతో విద్యార్థుల సమస్యలను, వారి ఆవేదనను ప్రభుత్వ పెద్దల చెవిన వేయడంలో ఎరవెల్లి జగన్ నూటికి నూరు శాతం సఫలమయ్యారు. ఆయన అలుపెరగని దీక్ష, వ్యూహాత్మక పోరాటం వల్లే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. లక్షలాది మంది విద్యార్థులకు అండగా నిలిచి, సర్కారు మెడలు వంచి ఈ మహా విజయాన్ని సాధించిన జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది.

**యథాతథంగా సాంకేతిక విద్యాశాఖ**

విద్యార్థి జేఏసీ ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో.. సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు యథాతథంగా కొనసాగనున్నాయి. సాంకేతిక విద్యాశాఖ, రాష్ట్ర సాంకేతిక విద్యామండలిల మనుగడకు వచ్చిన ముప్పు తప్పింది. స్కిల్ వర్సిటీకి అనుబంధంగా సాంకేతిక విద్యాశాఖలో ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియకు కూడా ప్రభుత్వం తక్షణమే బ్రేక్ వేసింది.

**పాత పద్ధతిలోనే పరీక్షలు**

డిప్లొమా కోర్సుల నిర్వహణలో ఎలాంటి మార్పు ఉండబోదని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనలు, అకడమిక్ సిలబస్, పరీక్షల విధానం పూర్తిగా పాత పద్ధతిలోనే కొనసాగుతాయని ప్రకటించింది. ఈ ఆందోళనల్లో విద్యార్థులతో పాటు పాలిటెక్నిక్ అధ్యాపకులు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సహాయ నిరాకరణ చేపట్టడం ఉద్యమానికి మరింత బలాన్నిచ్చింది. జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్ పట్టుదల, అధ్యాపకుల ఒత్తిడితో ఎట్టకేలకు పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణ సాధ్యమైంది. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు జేఏసీ సాధించిన ఈ విజయం పాలిటెక్నిక్ విద్యా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విద్యార్థి, అధ్యాపక సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. ఎరవెల్లి జగన్ కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## నేను చాలా తక్కువ చెప్పిన.. సీఎం సన్నిహితుడి ప్రవర్తనపై మహిళా వ్యాపారవేత్త కే శోభా రెడ్డి

రేవంత్ సర్కార్‌లో ఓ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ ఏకంగా సీఎం సన్నిహితుడి నుంచి ఎదురైన చేదు అనుభవాన్ని వెల్లడిస్తూ తన ఆవేదన వ్యక్తం చేసిందని తెలిసిందే. సీఎం సన్నిహితుల వేధింపుల గురించి ఎక్స్ ఖాతా ద్వారా షేర్ చేసుకుంది. సాయం కోరితే తనను సీఎం సన్నిహితుడు గెస్ట్ హౌస్‌కు రమ్మని పిలిచాడని కె.శోభా రెడ్డి అనే మహిళా వ్యాపారవేత్త వాపోయింది. తాజాగా ఈ ఘటనపై కె.శోభా రెడ్డి మరోసారి నెట్టింట ఓ వీడియో షేర్ చేసింది. నేను చేసిన ట్వీట్ గురించి రకరకాల ఊహాగానాలు లేవనెత్తుతున్నారు. ఆ పార్టీవాళ్లు పెట్టిస్తున్నారా..? ఈ పార్టీవాళ్లు పెట్టిస్తున్నారా..? అని నెగెటివ్‌కామెంట్స్ పెడుతున్నారు. నాకు ఏ పార్టీలతో సంబంధం లేదు. ఒక అమ్మాయి బయటకు వచ్చి ఓ విషయం చెప్పిందంటే.. దాంట్లో ఎంత పారదర్శకత ఉంది.. ఎలా సాయం చేస్తమని చూడండి కానీ పార్టీలతో లింకులు పెట్టడమేంటి..? ఏ పార్టీ వాళ్లు ఏ సమస్య గురించి మాట్లాడొద్దా అని ప్రశ్నించింది. మాట్లాడితే మీరు ప్రతిపక్షం వాళ్లు కాబట్టి కావాలనే మీరిట్లా మాట్లాడుతున్నరని అంటరా..? ఎవ్వరు ఏ పార్టీవాళ్లైనా ఒక సమస్య వచ్చినప్పుడు అందరూ స్పందించాలి. . అందరూ మాట్లాడాలి.. తగిన న్యాయం చేయాలని ఎవరైనా బాధితులు కోరుకుంటరు. నేను అడ్వర్టైజింగ్ ఏజెన్సీ.. నేను పని కోసం చాలా మందిని సంప్రదించా. ఎమ్మెల్యేలు, మంత్రులు అందరినీ కలిశాను. అయితే వాళ్లు ఇది సీఎంకు సంబంధించిన సబ్జెక్ట్ కదా వెళ్లి ఆయనను కలవండి అన్నారు. అక్కడ సెక్రటేరియట్‌కు వెళ్తే ఆ ఫ్లోర్‌కు వెళ్లేందుకు అనుమతి ఉండదు. అపాయింట్‌మెంట్ ఇయ్యరు..



## ఎల్బీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

**రూ.1,60,000 వేలకు దక్కించుకున్న దండ రామకృష్ణారెడ్డి**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుచిత్ర పరిధిలోగల ఎన్సీఎల్ గోదావరి ఎల్బీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.1,60,000 వేలకు దండ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. దండ రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## బండ్లగూడ ఆర్టీఏ తీరు మారదా.. కానిస్టేబుల్ డబ్బులు లెక్కించిన వీడియో వైరల్

బండ్లగూడలో ఓ కానిస్టేబుల్ డబ్బులు లెక్కించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దర్యాప్తునకు ఆదేశించిన రవాణా శాఖ కమిషనర్ సోమవారం ఆ కార్యాలయ ఆర్టీవో రాంచందర్ నాయక్, ఎంవీఐ భీమ్‌సింగ్, డబ్బులు లెక్కించిన కానిస్టేబుల్ అరుణ్‌ను సస్పెండ్ చేశారు. ఆర్టీఏ కార్యాలయాల్లో దళారుల ప్రమేయంపై ఆర్టీవోలే బాధ్యత తీసుకోవాలని గతంలో రవాణా శాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కానిస్టేబుల్ అరుణ్ చేసిన నిర్వాకానికి ఆర్టీవో, ఎంవీఐపై వేటు పడింది. వారిని రవాణా శాఖ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

**ఆర్టీవోలపై కొందరి అజమాయిషీ!**

బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయం అంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందనే ఆరోపణలున్నాయి. ప్రతీ పనికో రేటు నిర్ణయించి వసూళ్ల పర్వం కొనసాగించడంలో ఆ కార్యాలయ సిబ్బంది పనితీరు ప్రత్యేకం. ఎల్ఎల్ఆర్, ఎన్‌వోసీ, పర్మిట్స్, ట్యాక్స్, వాహన యాజమాన్య హక్కుల బదిలీ తదితర పనులకు వంకలు పెట్టి మరీ వసూళ్లు చేస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళారులతో కలిసి కొంతమంది సిబ్బంది వాహనదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసింది. అయితే ఈ కార్యాలయంలో ఏ ఆర్టీవో విధులు నిర్వర్తించినా కిందిస్థాయి సిబ్బందిని నిలువరించలేకపోతున్నారు. నివారణ చర్యలు తీసుకోవడానికి ఆర్టీవో ప్రయత్నిస్తే సంఘాలు, కొందరి రాజకీయ నాయకుల పేర్లతో బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో ఏడాది పాటు ఆర్టీవో లేకుండానే బండ్లగూడ కార్యాలయంలో కార్యకలాపాలు సాగాయి. ఇన్‌చార్జ్ ఆర్టీవోతో పర్యవేక్షించినా ఫలితం లేదు. ఈ క్రమంలో ఇటీవల ఆసిఫాబాద్ నుంచి హైదరాబాద్‌కు బదిలీ అయిన ఆర్టీవో రాంచందర్‌ను బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయ ఆర్టీవోగా నియమించారు. నెల రోజుల్లోనే అక్కడి సిబ్బంది దళారులతో చేస్తున్న వ్యవహారంపై ప్రశ్నించి పారదర్శక సేవలకు శ్రీకారం చుట్టారు. ఇది మింగుడు పడని దళారులు, కొంతమంది అధికారులు సదరు ఆర్టీవోపై ఎలాగైన చర్యలు తీసుకునేలా ముమ్మర ప్రయత్నాలు చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో అనూహ్యంగా కానిస్టేబుల్ డబ్బులు లెక్కించిన వీడియో బయటకు రావడంతో ఆ కారణాన్ని చూపుతూ ఆర్టీవో రాంచందర్‌పై వేటు పడాల్సి వచ్చింది. ఆర్టీవో సస్పెన్షన్‌పై కొందరు ఆర్టీవోలు, ఎంవీఐలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. కానిస్టేబుల్ చేసిన తప్పిదానికి కొత్తగా వచ్చిన ఆర్టీవోను సస్పెండ్ చేయడం ఏంటని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దళారులు ఆర్టీఏ కార్యాలయాల్లోకి ప్రవేశించగానే సీసీ కెమెరా పట్టేస్తుందని, అత్యాధునిక కెమెరాలు ప్రతీ కార్యాలయంలో ఏర్పాటు చేస్తామని ఉన్నతాధికారులు గతంలో డాంబికాలు పలికారు. బండ్లగూడ ఆర్టీఏ కార్యాలయంలో నిత్యం అవినీతి కార్యకలాపాలు సాగుతాయని వాహనదారులు చెబుతున్నారు.

# అమరేశ్వర ఆలయంలో భక్తి వైభవం..!!

- సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ ఆధ్వర్యంలో అన్నదానం

- ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రామ ప్రముఖులు, భక్తులు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని శ్రీ అమరేశ్వర ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు, ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..**

అమరేశ్వర ఆలయ ప్రాంగణంలో వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. వేదమంత్రాలు, భక్తి గీతాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.

**భక్తులకు అన్నదానం..**

వినాయక ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ గుజ్జుల లావణ్య శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

**ఉత్సాహంగా పాల్గొన్న యువత**

వినాయక ఉత్సవాల్లో అంబట్‌పల్లి గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు పూజా కార్యక్రమాల నిర్వహణలో సహకరించారు. యువత సమన్వయంతో ఉత్సవ కార్యక్రమాలు సందడిగా సాగాయి. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు గ్రామ ఐక్యతను చాటేలా యువత భాగస్వామ్యం నిలిచింది.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు పలువురు తమ సహకారం అందించారు. గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా ఉత్సవాల్లో పాల్గొనడంతో అంబట్‌పల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.

**ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సవాలు**

అమరేశ్వర ఆలయంలో జరిగిన వినాయక ప్రత్యేక పూజలు భక్తులను ఆకట్టుకున్నాయి. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్తులు, యువతకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలోని చావుడి వద్ద ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ,14వ వర్ధంతి కార్యక్రమాన్ని విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించబడింది కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడడం జరిగింది. విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు సూర్య పెల్లి శివాజీ, వశీగరి రఘు, సురపల్లి వెంకటేష్,ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను భారతదేశ స్వాతంత్రం కోసం గాంధీజీతో పాటు పోరాటంలో పాల్గొన్నాడు మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలని తొలిసారిగా గొంతు విప్పినటువంటి తొలి తెలంగాణ ఉద్యమకారుడు ఆనాడు ముఖ్యమంత్రి పదవి ఇస్తానన్నా కానీ నాకు తెలంగాణనే కావాలన్నా గొప్ప రాజకీయ పండితుడు ఆచార్య లక్ష్మణ్ బాపూజీ ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు దోర్నాల అంజయ్య మేకని రామకృష్ణ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్లు,చిలుకూరి శ్రీను, పగిడిమర్రి విష్ణు, దోర్నాల అంజయ్య, సంగిశెట్టి అనంత, మేకని యాదగిరి, దువ్వ విజయలక్ష్మి, సూరపల్లి రాములు, సంగిశెట్టి ధనంజయ, విడం వెంకటేశం,గుర్రం సత్తి మీకని బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి

**వెంకటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్, సెప్టెంబర్ 21:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని సోమవారం ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఇటలీ దేశానికి చెందిన రోసన్నా నిట్టీ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు రామప్ప విశిష్టత, ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. ఈ సందర్బంగా వారు రామప్పకు యునెస్కో గుర్తింపు తరువాత పెరిగిన సందర్శకులు, ఆలయానికి పాలంపేట గ్రామానికి పెరిగిన ఆదాయం, పర్యాటకులకు కావలసిన సదుపాయాలు, అందుతున్న సౌకర్యాలు, జరిగిన అభివృద్ధి, జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు, పాలంపేట ప్రజల జీవన విధానం, ఆదాయ వనరులు గురించి గైడ్ విజయ్ నీ అడిగీ తెలుసు కున్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట కూడ అధికారి అసిఫ్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్ , శ్రీకాంత్, బద్రు, , పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మాజీ ఎంపిపి వావిలాల నర్సింలు కి డీజెఎఫ్ ఆహ్వానం

దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే డీజెఎఫ్ ధ్యేయం

జర్నలిస్టులకు సంక్షేమ సదుపాయాలు కల్పించాలి

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి ముక్కగల్ల యాదన్న

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 21:** అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హత్నూర మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలును డీజెఎఫ్ జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా సలహాదారు కిషన్ రావు సోమవారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకువచ్చి పోరాడటమే డీజెఎఫ్ ధ్యేయమని తెలిపారు. దళిత జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అర్హులైన వారికి ఉచిత బస్, రైలు పాసులు, నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించడంతో పాటు, అకాల మరణం చెందిన వారికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని యాదన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పరమేషుల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# 60 ఏళ్లుగా మా స్వాధీనంలో ఉన్న భూమిపై వివాదం..

**ప్రజావాణిని ఆశ్రయించిన గుడిమల్లాపురం గ్రామస్తులు**



**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్లాపురం గ్రామంలోని 103 సర్వే నంబర్ భూమికి సంబంధించి కొందరు చేస్తున్న ఆరోపణలపై గ్రామస్తులు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలతో పాటు గ్రామస్తులను పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు తీసుకెళ్లి అధికారులకు తమ వివరణను సమర్పించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 60 సంవత్సరాల క్రితం మన్నే జనార్దన్ రెడ్డి వద్ద నుంచి 103 సర్వే నంబర్‌లోని భూమిని గ్రామానికి చెందిన పలువురు కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలుకు సంబంధించిన సేల్ డీడ్లు, సాదా బైనామాలు, రెవెన్యూ పట్టాలు తదితర పత్రాలు తమ వద్ద ఉన్నాయని, అనంతరం ఆయా స్థలాలు రెవెన్యూ రికార్డుల్లో ఇళ్ల స్థలాలుగా నమోదయ్యాయని పేర్కొన్నారు. అంతటి దేవయ్య కుటుంబానికి సంబంధించిన స్థలంపై గతంలో కూడా వివాదం ఏర్పడగా కోర్టును ఆశ్రయించామని, 1993లో కాంప్రమైజ్ డిక్రీ ఆర్డర్ కూడా పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం వారి వారసులు అంతటి వీరయ్య, యాదయ్య, సత్తయ్యలు అదే స్థలంలో నివాసం కొనసాగిస్తూ వచ్చారని చెప్పారు. 2015--16లో జరిగిన రివిజన్ రికార్డుల్లో తమ ఇళ్లకు, పేర్లకు సంబంధించిన వివరాలు నమోదయ్యాయని, 2017--18లో రికార్డులు ఆన్‌లైన్ చేసిన సమయంలో కూడా అసెస్‌మెంట్ నంబర్లు తమ పేర్లపై నమోదయ్యాయని తెలిపారు. పాత ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో, అందుబాటులో ఉన్న పత్రాలు మరియు గ్రామపంచాయతీ అనుమతులతో కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టామని గ్రామస్తులు వివరించారు. ఇటీవల తమపై భూమి ఆక్రమణకు సంబంధించిన ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని, అయితే తాము ఎలాంటి భూమిని ఆక్రమించలేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. తమ వద్ద ఉన్న సేల్ డీడ్లు, రెవెన్యూ రికార్డులు, ఇంటి అనుమతులు, అసెస్‌మెంట్ వివరాలు, పాత రికార్డులు మరియు ఇతర ఆధారాలను ప్రజావాణిలో అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. భూమికి సంబంధించిన అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించిన అనంతరం న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను గ్రామస్తులు కోరారు. సుమారు 60 సంవత్సరాలుగా ఆయా స్థలాల్లో నివసిస్తున్న కుటుంబాల సమస్యను అధికారులు సానుకూలంగా పరిశీలించి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంతటి వీరయ్య, అంతటి బుచ్చమ్మ, అంతటి సత్తయ్య, అంతటి ధనరాజ్, ముద్దంగుల నరసింహ,మన్నె ఇంద్ర సేన రెడ్డి ,మన్నె నర్సిరెడ్డి, మన్నె చిత్రసేన రెడ్డి ,వార్డ్ మెంబర్స్ ఉడుగు నాగరాజు, వీరమల్ల కార్తీక్ గౌడ్, ఏనుగు రఘుపతి, ఇద్దయ్య సంపంగి, గ్రామ ప్రజలు ఏనుగు బుచ్చిరెడ్డి,సిద్ద గోని శ్రీనివాస్, కారంగా మారయ్య, మన్నే సత్తిరెడ్డి, మన్నె శంకర్ రెడ్డి,అంతటి శంకరయ్య, ఏర్పుల బుచ్చయ్య, కుమ్మరి వెంకటయ్య, కరింగ యాదయ్య, టంగుటూరి బాబు, సిద్ద గోని గోపాల్, రేవల్లి ఎల్లయ్య, రేవెల్లి సత్తయ్య, సయ్యద్ నజీర్, ముద్దం యాదయ్య, పల్లం యాదయ్య, అనిమల్ల రాములమ్మ, పల్లె జయలక్ష్మి ,అంతటి కిష్టమ్మ, అంతటి యాదమ్మ,ఎపాటు గుడిమల్లాపురం గ్రామానికి చెందిన పలువురు ప్రజలు పాల్గొని ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించారు.

# పలిమెలలో ప్రభుత్వ ఉచిత మెగా హెల్త్ క్యాంప్

- మలేరియా, డెంగ్యూ సహా పలు వ్యాధులకు పరీక్షలు
- హెల్త్ ప్రొఫైల్‌తో పాటు పలు రకాల ప్రయోగశాల పరీక్షలు
- ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది అవగాహన



**క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్, పలిమెల మండలాల పరిధిలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పలిమెల గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీమతి డాక్టర్ టీ. కళ్యాణి అధ్యక్షతన, పలిమెల గ్రామ సర్పంచ్ జవ్వాజి పుష్పలత, పలిమెల ఎంపీడీవో సాయి పవన్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. పలిమెల గ్రామంతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాజీపేట, బోడాయిగూడెం, కామన్‌పల్లి, సర్వాయిపేట తదితర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హెల్త్ క్యాంప్‌కు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో జ్వరం తదితర అనారోగ్య లక్షణాలతో వచ్చిన వారికి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం రక్త నమూనాలను సేకరించారు. ర్యాపిడ్ డయాగ్నస్టిక్ టెస్ట్ (ఆర్‌డీటీ) ద్వారా పరీక్షలు నిర్వహించి, ఫలితాలను వెంటనే తెలియజేశారు. పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా హెల్త్ ప్రొఫైల్, థైరాయిడ్, ఎల్ఎఫ్‌టీ, ఆర్ఎఫ్‌టీ, సీబీపీ, హెచ్‌బీఎస్ఏజీ, సీఆర్‌పీ, ఈఎస్ఆర్, డెంగ్యూ తదితర పలు రకాల ప్రయోగశాల పరీక్షలను నిర్వహించారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందించి, ఆరోగ్య పరిరక్షణపై వైద్య సిబ్బంది తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ప్రజలు తమ సమీపంలోని సబ్‌సెంటర్, గ్రామ వైద్య ఆరోగ్య సిబ్బంది లేదా ఆశా కార్యకర్తలకు సమాచారం అందించి అవసరమైన వైద్య సేవలను పొందాలని సూచించారు. అవసరమైతే అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కాటు, కుక్క కాటు తదితర అత్యవసర పరిస్థితులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘురామ్, డాక్టర్ విజయ్ కుమార్, హెచ్ఈఓ సోనాజీ, హెచ్‌వీ సత్యనారాయణ, ఎల్‌టీ సుధాకర్, ఏఎన్ఎంలు బ్యూలా, లావణ్య, ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్తలు పద్మ, నాగలక్ష్మి, సరస్వతి, పంచాయతీ సెక్రటరీ సృజన్ తదితరులు పాల్గొన్నారు.






# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, చేనేత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం, చేనేత రంగం అభివృద్ధి కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఆమనగల్లు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు అవ్వారి శివలింగం, మున్సిపాలిటీ మాజీ వైస్ ప్రెసిడెంట్ భీమనపల్లి దుర్గయ్య, గుజ్జరి శ్రీనివాస్, గుజ్జరి తిరుపతయ్య, చిలువేరు వాసుదేవ్, చెరుకు రవి, వారి పాండు, భావనల శంకర్, అవ్వారి శ్రీశైలం, గౌడ సంఘం అధ్యక్షులు, మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి, చెన్నకేశవులు, పద్మశాలి కుల బాంధవులు, చేనేత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని పూజలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** వినాయక చవితి సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో బుద్ధినాథ్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వినాయకుడికి పుష్పాలు, కొబ్బరికాయలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆమనగల్లు ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన వినాయకుడిని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తదితర అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, చుక్క నిరంజన్, సురమల్ల సుభాష్, చందు, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, అనంతుల సైదులు, శ్రీశైలం, గుత్తి బాలస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు సతీష్, కిరణ్, బుజ్జి, చింటు, గణేష్, కార్తిక్, భరత్, వస్పుల కృష్ణ, శివతో పాటు కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలో సుధాకర్ యాదవ్‌కు అరుదైన గౌరవం

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :-** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని పి.ఎస్. ఫంక్షన్ హాల్‌లో భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారం--2026 సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాలకు చెందిన రక్తదాతలు, సామాజిక సేవకులను వారి సేవలను గుర్తించి ఈ కార్యక్రమంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 320 సార్లు రక్తదానం చేసిన సంపత్ కుమార్ హాజరయ్యారు. భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కురిమేటి నవీన్ చేతుల మీదుగా అమ్మ ఫౌండేషన్ కోశాధికారి పేరగాని సుధాకర్ యాదవ్ ఉత్తమ సేవా పురస్కారం--2026 అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ..అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా దాతల సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోఅనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, వికలాంగులకు వీల్‌చైర్లు అందించడం, నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్తం అందించడం, మెడికల్ క్యాంపులు నిర్వహించడం వంటి పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజలకు, నిరుపేదలకు, అవసరంలో ఉన్న వారికి అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారంతో సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ పురస్కారం తనకు మాత్రమే దక్కిన గౌరవం కాదని, అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా, వస్తు రూపంలో సహకరిస్తున్న ప్రతి ఒక్క దాతకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒక్క ప్రాణం కూడా రక్తం అందక కోల్పోకుండా యువత ముందుకు వచ్చి రక్తదాతలుగా మారాలని సుధాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. రక్తదాతలుగా మారండి... ప్రాణదాతలుగా శాశ్వతంగా నిలిచిపోండి అని యువతకు సందేశం ఇచ్చారు. రక్తదానంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, దాతలు మరియు సేవాభిమానుల సహకారంతో అవసరమైన వారికి అండగా నిలుస్తామని సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో ఆయుర్వేదిక్ ఫుడ్ ఫెస్టివల్..!!

- ఆయుర్వేద దినోత్సవాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమం
- యోగా, మెడిటేషన్‌తో ఆరోగ్య చైతన్యం
- ధ్యానానికి ప్రాధాన్యత ఇవ్వాలన్న యోగా ఇన్‌స్ట్రక్టర్ శ్రీధర్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడంతో పాటు ఆయుర్వేద విధానంలో లభించే సహజ ఆహార పదార్థాల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ ఆయుష్ యునాని డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నౌరీన్ గౌహార్ మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన జీవన విధానానికి పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. రోజువారీ ఆహారంలో సహజసిద్ధమైన, పోషక విలువలు కలిగిన పదార్థాలను భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. ఆయుర్వేద ఆధారిత ఆహార పదార్థాల వినియోగం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

### ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో అవసరం

అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌లో వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. స్థానికంగా సులభంగా లభించే ధాన్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితరాలను ఆహారంలో చేర్చుకోవాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. చిన్నారుల ఎదుగుదలకు, మహిళల ఆరోగ్యానికి సమతుల్య ఆహారం ఎంతో అవసరమని సూచించారు.

### యోగా, మెడిటేషన్‌తో ఆరోగ్య అవగాహన

కార్యక్రమంలో భాగంగా యోగా, మెడిటేషన్ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. యోగా ఇన్‌స్ట్రక్టర్ నీలారపు శ్రీధర్ ఆధ్వర్యంలో పాల్గొన్న వారికి యోగా సాధన, ధ్యానం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునే విధానాలను వివరించారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా, ధ్యానానికి కేటాయించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు.

### అధికారుల సూచనలు.. గ్రామస్తుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో యోగా ఇన్‌స్ట్రక్టర్ నీలారపు శ్రీధర్, ఫార్మసిస్ట్ శ్రీనివాస్, పీటీఎస్ మధు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఆయుర్వేదం, పోషకాహారం, యోగా, ధ్యానం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమం గ్రామస్తులకు ఆరోగ్యంపై మరింత చైతన్యం కలిగించింది. చిన్నారులు, మహిళల ఆరోగ్య పరిరక్షణలో పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# నెట్‌హౌస్ సాగుతో రైతులకు కొత్త దారి



**కల్వకుర్తిలో ఖేతీ ఆదర్శ రైతు సమ్మేళనం.. నలుగురు రైతులకు ఘన సన్మానం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఖేతీ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ, ఉద్యానవన శాఖల సంయుక్త సహకారంతో సోమవారం కల్వకుర్తి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఖేతీ ఆదర్శ రైతు సమ్మేళనం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తితో పాటు సమీప మండలాల నుంచి 40 మందికి పైగా రైతులు, సెర్ప్ సిబ్బంది హాజరయ్యారు. నెట్‌హౌస్ సాగులో విజయవంతంగా పంటలు సాగు చేస్తున్న నలుగురు రైతులను జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఖేతీ టీమ్ లీడర్ విష్ణువర్ధన్ తుంకుంట్ల మాట్లాడుతూ సెర్ప్ రుణాలు, ఉద్యానవన శాఖ సబ్సిడీల సహకారంతో కల్వకుర్తి ప్రాంతంలో నెట్‌హౌస్‌ల ఏర్పాటు చేపట్టిన తీరును వివరించారు. ఇప్పటివరకు 12 పంటలు పూర్తికాగా, వాటిలో 8 పంటలు విజయవంతమై సగటున రూ.16 వేల వరకు లాభం వచ్చినట్లు తెలిపారు. భూమి తయారీ, బెడ్ తయారీ, మల్చింగ్, విత్తడం, ట్రెల్లిసింగ్, స్టేకింగ్ వంటి యాజమాన్య పద్ధతులను శాస్త్రీయంగా పాటించడం ద్వారా పంటల సాగులో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పంటలో ఏవైనా సమస్యలు తలెత్తితే వాటికి సంబంధించిన ఫోటోలను 7337506444 కస్టమర్ సపోర్ట్ నంబర్‌కు పంపితే వెంటనే పరిష్కార సూచనలు అందిస్తామని తెలిపారు. ఖేతీ తెలంగాణ రాష్ట్ర హెడ్ విట్టల్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 41 మంది రైతులకు సబ్సిడీ అందిందని, మిగిలిన 46 మంది రైతులకు కూడా త్వరలో సబ్సిడీ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ హెచ్‌ఓ మహేశ్వరి మాట్లాడుతూ నీటి లభ్యతను సమర్థంగా వినియోగించుకునేందుకు రైతులు నెట్‌హౌస్ సాగును వినియోగించుకోవాలని సూచించారు. నెట్‌హౌస్‌లలో సాగు చేయడం వల్ల పురుగుల బెడదను తగ్గించడంతో పాటు వర్షాలు, అధిక ఎండ నుంచి పంటలకు రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ సబ్సిడీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ హెచ్‌ఈఓ శివలీల, సెర్ప్ ఏపీఎం చంద్రయ్య, వివిధ మండలాల సీసీలు, ఖేతీ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.




## బోరు మోటార్లు, కేబుల్ వైర్ల దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

**ఒక మోటార్, 500 మీటర్ల కేబుల్ వైర్ స్వాధీనం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గత నెల రోజులుగా కల్వకుర్తి, ఊర్కొండ మండలాల పరిధిలో రైతుల వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో బోరు మోటార్లు, కేబుల్ వైర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తి రాత్రి సమయంలో వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన బోరు మోటార్లు, కేబుల్ వైర్లను దొంగతనం చేస్తున్నట్లు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక బోరు మోటార్‌తో పాటు సుమారు 500 మీటర్ల కేబుల్ వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. రైతుల వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## గ్రామాల్లో వైకుంఠధామ స్థలాలను శుభ్రపరచాలి

**నీరు,కరెంటు సౌకర్యం కల్పించాలి**

**ఎమ్మార్వో కి వినతి పత్రం**

**బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైకుంఠధామాలు వైకుంఠధామాల్లో నిరు, కరెంటు, కరెంటు సౌకర్యం లేక చెత్తాచెదారంతో నిండి ఉన్నాయని ఎమ్మార్వో కి మండల గ్రీవెన్స్ లో సంబంధిత అధికారులకు వినతి పత్రం సమర్పించిన బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నాయకుల బృందం. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ...గ్రామాల్లో వైకుంఠధామాల్లో ఉన్న సమస్యలను గ్రామ నాయకులు పట్టించుకోక కరెంటు,నీరు లేక చెత్తాచెదారంతో నిండి ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వైకుంఠధామాలకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టిన ఎలాంటి ఉపయోగం లేకుండా ఉన్నాయని అన్నారు. తక్షణమే వైకుంఠధామ స్థలాన్ని శుభ్రపరిచి ఉపయోగకరంగా ఉండేలా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మల్ల బోయిన గోవిందరావు, పురాణం దివాకర్, కొండ హర్షవర్ధన్, ధారావత వీరు నాయక్, గల్లా చక్రపాణి,పిట్టల సూరిబాబు, బానోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలి

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. నేడు ఖమ్మంలోని మంచి కంటి ఫంక్షన్ హాల్ లో జరిగే కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండలంలోని ముఠాపురం, మంగ్రాజుపల్లి, బోదులబండ, పైనంపల్లి, భైరవునిపల్లి నేలకొండపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్సీల సంక్షేమ అభివృద్ధి కోసం అనేక హామీలు ఇచ్చి నేడు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం 18 శాతం రిజర్వేషన్లు పెంపు అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం, ఇంటి స్థలాలు లేని ప్రతి దళితులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు ఆరు లక్షల ఆర్థిక సాయం, గత ప్రభుత్వం గుంజుకున్నా ఎస్సీ అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా యజమాని హక్కులు కల్పించి ఇవ్వడం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీల ఉపాధి కొరకు ప్రతి ఏడాది ఎస్సీ కార్పొరేషన్కు 750 కోట్లు కేటాయించడం వంటి అనేక హామీలను తుంగలో తొక్కిందన్నారు. అధికారం చేపట్టి మూడేళ్లు గడుస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హామీలు అమలు చేయాలని లేనియెడల దళితులందరినీ ఐక్యం చేసి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.నేటి కెవిపిఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి సంఘం రాష్ట్ర నాయకులు హాజరవుతున్నందున కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి పొట్టపెంజర స్టాలిన్, పొట్టపెంజర బాబు, దేవపొంగు అంబోతు, పొట్టపెంజర నగేష్, వెంకయ్య, సిల్వరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయబద్ధంగా కార్యసిద్ధి మహాగణపతి నిమజ్జనం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపూర్‌లో క్రెస్కో డిఫెన్స్ కాలనీలో ప్రతిష్ఠించిన కార్యసిద్ధి మహాగణపతికి ఏడవ రోజు సందర్భంగా ఆదివారం రాత్రి సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి నామస్మరణతో సందడి చేశారు. ఈ సందర్భంగా సింగపూర్ మున్సిపల్ కౌన్సిలర్ వసంత మహేందర్ రెడ్డి, శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, బీజేపీ ఎండోమెంట్స్ సెల్ ధార్మిక సంస్థ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ.. నేటి రోజుల్లో పలు ప్రాంతాల్లో జరిగే నిమజ్జన కార్యక్రమాల్లో సంప్రదాయాలు కనిపించకపోవడం బాధాకరమన్నారు. అయితే కార్యసిద్ధి మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని హిందూ సనాతన ధర్మ సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటిసారిగా కార్యసిద్ధి మహాగణపతి ప్రతిష్ఠించినప్పటికీ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమంలో ప్రభుచారి రూ.51 వేలతో లడ్డూను సొంతం చేసుకున్నారు. రెండో లడ్డూను వెంకటేశ్వరరావు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యసిద్ధి మహాగణపతి గణేష్ కల్చర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, క్రెస్కో డిఫెన్స్ కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తలకొండపల్లి మండల బీజేపీ అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవ ఎన్నిక



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.. జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహ ఆధ్వర్యంలో నీలకంఠ పాండుకు బీజేపీ కండువా కప్పి మండల అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడిని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలకంఠ పాండు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన తల్లోజు ఆచారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెక్కల లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షుడు రవి గౌడ్, వెంకట్రావుపేట సర్పంచ్ ఈ. మహేష్, పోతుగంటి మహేష్, వెంకటేష్, శ్రీశైలం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన మండల అధ్యక్షుడు నీలకంఠ పాండుకు అభినందనలు తెలిపారు.

# కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ కోసం నాటి పోరాటం.. కల్వకుర్తి కోర్టులో హాజరైన వంశీచంద్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(ఆమనగల్లు):** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ సాధన కోసం పదేళ్ల క్రితం తాను చేపట్టిన పోరాటం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం తన సంకల్పం నేటికీ కొనసాగుతోందని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, ఎస్ఎస్‌ఏ జాతీయ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఉద్యమానికి సంబంధించిన కేసులో కల్వకుర్తి కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్తున్న వంశీచంద్‌రెడ్డి సోమవారం ఆమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వరి శివలింగం తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ.. 2016లో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు నాలుగో రోజున అరెస్టు చేసి కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. కల్వకుర్తి ప్రజల ఆకాంక్ష కోసం సాగించిన ఆ ఉద్యమం తన రాజకీయ జీవితంలో ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి నిరంతరంగా సాగించిన పోరాటాల ఫలితంగానే కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పడిందని ఆయన తెలిపారు. పదేళ్లు గడిచినా ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం తన ప్రయాణం ఆగలేదని, కల్వకుర్తి ప్రాంత ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని వంశీచంద్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణనాయక్ అలీమ్, వసపుల శ్రీశైలం, ఫిరోజ్, బాబా, రాఘవేందర్, శ్రీకాంత్, మహేష్, మల్లేష్, ధోని, రామకృష్ణ, అశోక్, తోట శ్రీను, నాసర్, రమేష్, పులికంటి మైసయ్య, శ్రీనునాయక్, శ్రీధర్‌నాయక్, గోపాల్, కృష్ణయ్య, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



## చీపునుంతలలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాముఖ్యతపై అవగాహన**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాముఖ్యత, వాటి ద్వారా ప్రజలకు అందే ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి రాజు, వార్డు సభ్యులు ఆల్వాల్ రెడ్డి, మేడమోని రాజు, గుమ్మడి శారద, చినుకుంట్ల అంజమ్మ, గ్రామ కార్యదర్శి రాములు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ రఘుపతి, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి

**కల్వకుర్తి పట్టణంలో భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్ సమీపంలో వేపచెట్టు వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు.



# రైతులను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ):** రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండలంలోని రైతు వేదికలో మహిళా రైతుల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ అధ్యక్షతన రైతులకు పూర్తి సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరికిషన్ నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మట్ట వెంకటయ్య, మోతిలాల్, గ్రామ ఉపసర్పంచ్ శ్రీను ముదిరాజ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పాపి రెడ్డి నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోగల పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 8ని బ్లాక్,14బి బ్లాక్ రోడ్డు స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్దకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజలో పాల్గొని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ని, ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు మహాగణపతి స్వామి వారిని మన అందరిపై, ప్రజలు అందరు చల్లగా అష్టఐశ్వర్య లతో, ఆయురారోగ్యాలతో వుండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, దొడ్డ రామిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, రమేష్ యాదవ్, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, మాయ బాలనర్సయ్య, డాకురి అక్కిరెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, వంగర శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్, పాండుగౌడ్, చంద్రయ్య, రాజ నరసింహ రెడ్డి, గోపాల్, దొడ్డ సాయి రెడ్డి, కృష్ణ, వెంకట్ రెడ్డి, సాయి, బి వీ కే శ్రీకాంత్, సంతోష్ గుప్త, రాజిరెడ్డి, రాజేందర్, మల్లేష్ మేస్త్రి, ఉపేందర్, మహేందర్ రెడ్డి, నాగార్జున, మల్ల రెడ్డి, చిన్న, వెంకట్ రెడ్డి, అనిల్, రంగారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీ కాంత్, సుశీల్, ప్రతాప్ రెడ్డి, రమణ చారి, వెంకట్ రెడ్డి, సునీల్, దామోదర్ రెడ్డి, జితేందర్, హనుమంతు యాదవ్, జగన్ రెడ్డి, రాజు, రవి నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నేతల పరిశీలన

**క్రైమ్ మిర్రర్ షాబాద్ సెప్టెంబర్ 21:** షాబాద్: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్వర్‌రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌ను సోమవారం కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన బృందం ఫామ్‌హౌస్ పరిసరాలను పరిశీలించి భూమి వివరాలు, యాజమాన్య హక్కులు, భూకేటాయింపులు, నిర్మాణ అనుమతులు, భూమి వినియోగంపై ఆరా తీసింది. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూమి, నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్, ప్రణాళికా శాఖల అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు లేదా భూవినియోగం జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణను పారదర్శకంగా నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,




భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగావకాశం!

**ఫిజికల్ సైన్స్ సి.ఆర్.టి. పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం**




**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో, ఖాళీగా ఉన్న సిఆర్టి. ఫిజికల్ సైన్స్ గెస్ట్ ఫ్యాకల్టీ, పోస్టును భర్తీ చేయనున్నట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు బీఎస్సీ, బీఈడీ విద్యార్హతలను కలిగి ఉండాలన్నారు. సంబంధిత అర్హతలు ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 22 నుంచి సెప్టెంబర్ 25 వరకు తమ దరఖాస్తులను, నేరుగా మర్రిగూడ కేజీబీవీ పాఠశాలలో, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు అందజేయాలని అధికారులు సూచించారు. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9603749060 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# గణపతి నవరాత్రుల్లో ఆధ్యాత్మిక శోభ..!!

**శివాకేశవ ఆలయంలో వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు**

**యువత ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ఘనంగా ఉత్సవాలు**

**యువత ఆధ్వర్యంలో 24 గంటల నిర్విరామ భజన**

**భజన కార్యక్రమంలో యువతతో పాటు మహిళల సందడి**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శివాకేశవ ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ చార్యులు వేద మంత్రోచ్చారణల నడుమ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలు, ప్రత్యేక అర్చనలు, నైవేద్య కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టారు. వేద మంత్రాల ఘోషతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

### శివాకేశవ ఆలయంలో భక్తుల సందడి

వినాయక ఉత్సవాల్లో భాగంగా శివాకేశవ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న భక్తులు గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఆలయంలో భక్తుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది.

### యువత ఆధ్వర్యంలో ఘనంగా గణపతి మండపం

సూరారం గ్రామ యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. యువత ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడికి పూజలు, నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ప్రతిరోజూ భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తూ వినాయక ఉత్సవాలను వైభవంగా



కొనసాగిస్తున్నారు. యువత చేపడుతున్న కార్యక్రమాలకు గ్రామస్థులు కూడా సహకరిస్తున్నారు.

### 24 గంటల నిర్విరామ భజనతో మార్మోగుతున్న మండపం

గణపతి మండపం వద్ద ఏకం కార్యక్రమంలో భాగంగా 24 గంటల నిర్విరామ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ భజనలో యువతతో పాటు మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రాత్రింబవళ్లు భక్తి గీతాలు, భజనలతో మండపం పరిసరాలు మార్మోగుతున్నాయి. యువత, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ భజన కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు.

### భక్తి కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ

శివాకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు, గణపతి మండపం వద్ద 24 గంటల నిర్విరామ భజన కార్యక్రమాలతో సూరారం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, గ్రామస్థులు సమన్వయంతో ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటూ భక్తి భావాన్ని చాటుతున్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# గంగా కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**రూ.65,016కు లడ్డూ దక్కించుకున్న చిన్నారులు**

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 21 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని గంగా కాలనీలో గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాట నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. లడ్డూ వేలం పాటలో చిన్నారులు సుప్రీత్, ఆద్య పోటీపడి రూ.65,016కు లడ్డూను దక్కించుకున్నారు. చిన్న వయసులోనే దైవభక్తితో పాటు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించిన చిన్నారులను, వారి కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణనాథుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ఎస్ఐ జాడీ శ్రీధర్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, శ్రీనివాస్ దంపతులు, కౌన్సిలర్ గండమల్ల కృపానందం (గ్యాస్ నాని), డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ కమిటీ ప్రతినిధులు పోగుల లచ్చులు, కట్ల రమేష్, గన్ను నరేందర్ రెడ్డి, జక్కుల రమేష్, వెంకన్న, సుంకు శ్రీనివాస్, కాదండి క్రాంతి, ధన్‌సింగ్, డిప్పు శ్రీనివాస్, బొల్లి రమేష్, కొమ్మకుల సంజీవ్, బొల్లి రంజిత్, అంతడుపుల నాగరాజు, చందు, భక్తులు పాల్గొన్నారు.



# రంజిత్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి అభిమానులు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శంకర్‌పల్లికి చెందిన అభిమానులు ఆయనను సోమవారం హైదరాబాద్‌లోని నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి, టిల్లు, పర్వేద రవి తదితరులు రంజిత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డితో అభిమానులు కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.